
# నవభూమి

## నల్లగొండ అనుబంధం

20 అక్టోబర్,2024 ఆదివారం పేజీలు:4

www.epaper.navabhoomi.in



# యాదాద్రి క్షేత్రంలో నృత్య ప్రదర్శన

**యాదగిరిగుట్ట-నవభూమి:** యాదాద్రి దేవాలయం సన్నిధిలో హైద్రాబాద్‌కు చెందిన శివపాద మంజరీ నాత్యాలయం బృందం శనివారం కూచిపూడి నాట్య ప్రదర్శన జరిగింది. ఈ నాట్య ప్రదర్శన ను భక్తులు తిలకించారు.

**వృద్ధ భక్తులకు సేద తీరే వసతులు**

యాదాద్రి పుణ్యక్షేత్ర సందర్శన కోసం వచ్చే భక్తులలో నడవలేని వారితో పాటు వృద్ధులు, వికలాంగులు,చంటి పిల్లల తల్లులు బ్యాటరీ వాహనాల ద్వారా ఆలయానికి చేరే సదుపాయాన్ని కల్పించిన శ్రీలక్ష్మీ నరసింహస్వామి దేవస్థానం సేద తీరేందుకు సైతం ప్రత్యేక షెడ్ ద్వారా వసతిని కల్పించింది. వీవీఐపీ ల వాహనాల పార్కింగ్,లిఫ్ట్ ప్రాంగణంలో సదరు భక్తులు బ్యాటరీ వాహనాల కోసం వేచి ఉండే సమయంలో సేద తీరేందుకు తగు సౌకర్యాలతో ఈ వసతి కల్పించామని ఆలయ ఈవో భాస్కర రావు తెలిపారు.

# వెళ్లొద్దు టీచర్..!

**బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయిని జ్యోతి చుట్టూ చేరి విలపిస్తున్న విద్యార్థులు**

**విద్యాబుద్ధులు నేర్పిన టీచర్ బదిలీపై వెళ్తుంటే..తట్టుకోలేకపోయిన చిన్నారులు**

**తుంగతుర్తి-నవభూమిప్రతినిధి:** ఉపాధ్యాయుల చుట్టూ చేరి.. ఎక్కడికి వెళ్లొద్దని, తమ బడిలో ఉండాలంటూ విలపించారు. రోదిస్తున్న చిన్నారులను చూసి ఉపాధ్యాయులూ కంటతడి పెట్టారు. ఈ ఘటన శనివారం తుంగతుర్తి మండలం వెంపటి ప్రాథమిక పాఠశాలలో చోటుచేసుకుంది. గత 11 ఏళ్లుగా ఆ పాఠశాలలో పనిచేసి బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులు జ్యోతి, శ్రీనివాస్‌లకు శనివారం వెంపటి ప్రాథమిక పాఠశాలలో వీడ్కోలు, కొత్తగా చేరిన ఉపాధ్యాయులకు స్వాగత సమావేశం ఏర్పాటు చేశారు. వారందరినీ ప్రధానోపాధ్యాయిని వెంకటరామనర్సమ్మ, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఘనంగా సన్మానించారు. అప్పటి వరకు సరదాగా గడిపిన విద్యార్థులు ఉపాధ్యాయులు బయటకు వెళ్లేందుకు గేటు వద్దకు రాగానే ఒక్కసారి గుంపుగా వారి చుట్టూ చేరి కన్నీరుపెట్టుకున్నారు. మమ్ములను వదిలి పోవద్దని గట్టిగా పట్టుకొని విలపించారు. అక్కడే ఉన్న తల్లిదండ్రులు, తోటి ఉపాధ్యాయులు చెమ్మగిల్లిన కళ్లతో వారికి వీడ్కోలు పలికారు.



# శ్రీహరి కోటకు.. విద్యార్థి తేజ

**హర్షవర్ధన్‌రెడ్డిని అభినందిస్తున్న తేజ విద్యాలయ ప్రిన్సిపల్ రమా**




**కోదాడ-నవభూమిప్రతినిధి:** జాతీయ అంతరిక్ష పరిశోధన సంస్థ, భారత కేంద్ర శాస్త్ర సాంకేతిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో..ఆగస్టు 23న జాతీయ అంతరిక్ష దినోత్సవం సందర్భంగా దేశ వ్యాప్తంగా విద్యార్థులకు 'జాతీయ అంతరిక్ష దినోత్సవ క్విజ్-2024' పోటీలు నిర్వహించారని, అందులో ప్రతిభ చూపిన కోదాడకు చెందిన విద్యార్థి గుజ్జుల హర్షవర్ధన్‌రెడ్డి ఎంపికైనట్లు తేజ విద్యాలయ ప్రిన్సిపల్ రమా తెలిపారు. దేశవ్యాప్తంగా ఆగస్టు 10 నుంచి సెప్టెంబరు 30 వరకు ఈ పోటీలను నిర్వహించగా.. 3,66,308 మంది పాల్గొన్నారని, అందులో 100 మందిని ఎంపిక చేశారన్నారు. తేజ పాఠశాల నుంచి 200 మంది విద్యార్థులు పాల్గొనగా 7వ తరగతి విద్యార్థి హర్షవర్ధన్‌రెడ్డి ఎంపికయ్యాడని తెలిపారు. ఎంపికైన వారిని భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో)వారు అంతరిక్ష రాకెట్ ప్రయోగ కేంద్రం శ్రీహరి కోటను సందర్శించే అవకాశం కల్పించినట్లు చెప్పారు. హర్షవర్ధన్‌రెడ్డిని డైరెక్టర్ సోమిరెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.

# నూతన వీసీగా బాధ్యతల స్వీకరణ

**నల్గొండ-నవభూమిబ్యూరో:** మహాత్మాగాంధీ విశ్వవిద్యాలయం నూతన వీసీగా ప్రొ.అల్తాఫ్ హుస్సేన్ శనివారం వర్సిటీలోని ఆయన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వీసీగా పనిచేసిన అనుభవంతో వర్సిటీని మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంతో పాటుగా వారి విద్యాభివృద్ధికి సహకరించనున్నట్లు తెలిపారు. యూనివర్సిటీతో పాటు పరిధిలోని అన్ని కళాశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేలా ప్రణాళికలను అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల్లో పరిశోధన పరిజ్ఞానం పెంపొందించేలా సెమినార్‌లు నిర్వహించేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. అనంతరం వర్సిటీలోని పలు విభాగాలను పరిశీలించి అధ్యాపకులు, సిబ్బందితో ముచ్చటించారు. నూతన



వీసీకి ఎంజీయూ రిజిస్ట్రార్ అల్వాల రవి, ఓఎస్డీ టూ వీసీ ప్రొ.అంజిరెడ్డి, వై.ప్రశాంతి, ఉపేందర్‌రెడ్డి, మద్దిలేటి, వెంకటరమణారెడ్డి, అరుణప్రియ, రాంరెడ్డి, ప్రేమ్‌సాగర్, అధ్యాపకులు అభినందించారు.


# మాలమహానాడు ఆధ్వర్యంలో మాలల మహాపాదయాత్ర గోడ పత్రిక ఆవిష్కరణ



**తిరుమలగిరి,నవభూమి,అక్టోబర్ 19 :**తుంగతుర్తి నియోజకవర్గ తిరుమలగిరి మున్సిపాలిటీ కేంద్రంలో మా లమహానాడు ఆధ్వర్యంలో శనివారం నాడుడాక్టర్ బి.ఆర్అంబేద్కర్ విగ్రహానికిపూలమాలలువేసిమాల ల మహాపాదయాత్ర గోడపత్రికను ఆవిష్కరించిన మాల మహానాడు మున్సిపాలిటీ అధ్యక్షులు గంటల క్ష్మణ్ .ఈ సందర్భంగా గంటలక్ష్మణ్ మాట్లాడుతూ ఈనెల25వ తారీకు నుండి తెలంగాణ జిల్లాలలో రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులుపిల్లి సుధాకర్ భద్రాచలంనుండి చేపడు తున్న మాలలమహాపాదయాత్రకు తుంగతుర్తినియోజకవర్గ%శీ%లోఉన్న టువంటి మాల సోదర, సోదరీమ ణులందరు ప్రతిఒక్కరు తప్పకుం డా హాజరై మాలల మహాపాదయా త్రకు సంఘీభావం తెలిపి మహాపా దయాత్రను విజయవంతం చేయా లని గంట లక్ష్మణ్ కోరారు. మాల జాతికోసంతనజాతినిఐక్యంచేయ డం కొరకు తీసుకున్నటువంటి మ హాపాదయాత్ర నిర్ణయం సాహసో పేతమైనదని యువకుడు ఉత్సా హవంతుడు దమ్ము ధైర్యం ఉన్న వ్యక్తి మన వాళ్లందరికి బాసటగా నిలిచిన తనఅడుగుకు మనఅడు గును బలాన్నిచ్చి తనకుఉత్సాహా న్ని మనందరం కల్పించాలనిగంట లక్ష్మణ్ కోరారు.ప్రతి ఒక్కమాలలు ఈ మహా పాదయాత్రలో పాల్గొని విజయవంతం చేయాలని మాలల కు గంటలక్ష్మణ్ పిలుపునిచ్చారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు గంటసందీప్,ఉదయ్,మద్దెల ప్రభు దాస్,దాసరిప్రకాష్,గంటయాకూబ్,గడ్డి దిలీప్, జాన్ నరసయ్య, రవి, జీవి,ప్రశాంత్,చిలుకూరి చిరంజీవి, గుడిశాలఅనిల్,వి ఎంకన్న,సిహెచ్ మణికుమార్,వి.శేఖర్,వై ప్రకాష్ త దితరులు పాల్గొన్నారు.

# బిసి, ఎస్సీ, ఎస్టీ భవనాలను ఉపయోగంలోకి తీసుకురావాలని ధర్నా

**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 19:**–బిసి, ఎస్సి, ఎస్టీల కోసం నిర్మించిన భవనాలను ఉపయోగంలోకి తీసుకురావాలని కోరుతూ బిసి, ఎస్సి నాయకులు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేశారు. ఈ సందర్భంగా బిఎల్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు వస్కుల మట్టయ్య మాట్లాడుతూ ఆయా సామాజికవర్గాలకు గాను ఒకొక్క కోటి రూపాయలు వెచ్చించి అంబేద్కర్ భవన్, జ్యోతిరావు పూలే భవన్, సంత్ సేవాలాల్ భవనాలు నిర్మించి నిరుపయోగంగా ఉంచారని పేర్కొన్నారు. ఆయా సామాజిక వర్గాలు సభలు, సమావేశాలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అవకాశం కల్పించలేదని వివక్ష చూపుతున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ఆయా సామాజిక వర్గాల కార్యక్రమాలకు ఓపెన్ చేయాలని కోరుతూ మున్సిపల్ డిఇఇ వెంకన్నకు వినతిపత్రం సమర్పించారు. ఆయా హల్లలో కనీస సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుని కార్యక్రమాలకు జిల్లా కలెక్టర్ అనుమతితో ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పోతుగంటి కాశి, దాశరాజు జయరాజు, జ్వాల వెంకటేశ్వర్లు, మారం శ్రీనివాస్, కోల సైదులు, చేగొండి మురలియాదవ్, వస్కుల భరత్, వి.సుధీర్ కుమార్, తిరుమలగిరి అంజి, జి.నాగేశ్వరరావు, వస్కుల కిరణ్, జి.ఇమ్మనీయల్ పాల్గొన్నారు.





## క్రమశిక్షణ, దేశభక్తికి నిదర్శనం

# ఆర్ఎస్ఎస్ కర సేవకులు

◆ బీబీనగర్ ఎయిమ్స్ హెచ్ఓడి ప్రగ్నేష్ పర్మర్











**భూదాన్ పోచంపల్లి నవభూమి ప్రతినిధి అక్టోబర్ 19 :**పురపాలక కేంద్రంలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ పోచంపల్లి ఖండ్ వారి ఆధ్వర్యంలో శనివారం విజయదశమి ఉత్సవ కార్యక్రమాన్ని జడ్పీహెచ్ఎస్ బాలుర ఉన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ సందర్భంగా నగర పురవీధుల గుండా కరవేషణ దారుణతో ఆర్ఎస్ఎస్ సభ్యులంతా పద సంచలన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ దేశ పరిరక్షణ, సంస్కృతిని కాపాడడంలో మరో దేశ సైనికుల మాదిరిగా ఆర్ఎస్ఎస్ పని చేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య వక్తగా హాజరైన తెలంగాణ ప్రాంతీయ ప్రచార లింగం శ్రీధర్ మాట్లాడుతూ దేశంలో పెరుగుతున్న హిందుత్వ దేవాలయాలపై పెరుగుతున్న దాడులను ఎదుర్కోవడానికి ఆర్ఎస్ఎస్ కార్యకర్త పనిచేయాల్సిన అవసరం లేదని మన దేశ సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించే కునే బాధ్యత మన అందరిపై ఉందని ఆయన అన్నారు. డాక్టర్ ,హెడ్గేవర్ 100 సంవత్సరాల క్రితమే దేశ సంస్కృతి సాంప్రదాయాల కాపాడుకోవడం కోసం తయారుచేసిన సైన్యం ఆర్ఎస్ఎస్ అని ఆయన అన్నారు. దానికి అనుగుణంగా నేడు ఆర్ఎస్ఎస్ సైనికులు హిందూ పరిరక్షణ బాధ్యతతో పాటు దేశ ప్రజలు ఎదుర్కొనే ప్రతి విపత్తులో బాధ్యత వహిస్తూ ముందుండి పనిచేస్తున్నారనిచేస్తున్నారని ఆయన తెలిపారు. రాబోవు రోజుల్లో దేశంలో హిందుత్వాన్ని పరిరక్షించి బాధ్యత అందరిపై ఉంటుందని దాని భాగంలో ఆర్ఎస్ఎస్ ప్రజలకు ఎల్లప్పుడూ ప్రజలతో కలిసి పని చేస్తుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంచాలక్ బద్దం ప్రకాష్, కందు కార్యవాహ బడుగు మహేష్, కటకం నరహరి, పాండు, కాసోజు శివ, అరవింద్, బేతి కన్నయ్య, కుడికాల బిక్షపతి, యన్నం శివ, చక్రపాణి, వెంకటేష్, రుద్ర పాండురంగ శాస్త్రి, తదితరులు పాల్గొన్నారు.

# నవంబర్ 26వ విజయోత్సవ సభ

## ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరిసనోళ్ల బాలరాజు మాదిగ

**సూర్యాపేట ప్రతినిధి అక్టోబర్19( నవభూమి )** ఉమ్మడి నల్గొండ జిల్లా సమావేశం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని రిధిక ఇన్ హొటల్లో జరిగిన రాష్ట్ర జిల్లా ముఖ్య నాయకుల సమావేశం జరిగింది.ఈ సమావేశానికి టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు సిరిసనోళ్ల బాలరాజు మాదిగ ముఖ్య అతిథులుగా పాల్గొని వారు మాట్లాడుతూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ వర్గీకరణను రాష్ట్రాలు చేసుకునే అధికారం కల్పించినందుకు నవంబర్ 26వ ఉమ్మడి నల్గొండ జిల్లా విజయోత్సవ సభను నిర్వహించడం జరుగుతుంది. మాదిగ మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చా రు ఎస్సీ వర్గీకరణ సాధనకై గత కొన్ని సంవత్సరాలుగా అలుపెరుగని ఉద్యమాన్ని నడిపిస్తూ మాదిగ మాదిగ ఉపకులాలకు న్యాయం చేసే దిశగా ప్రయాణిస్తూ ఎస్సీ వర్గీకరణ ముఖ్య లక్ష్యంగా ఎంచుకుని టిఎంఆర్పిఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేసిన విజయాన్ని సాధించిన లిటిఎంఆ ర్పిఎస్ ఉద్యమ రథ సారథి ఇటుక రాజు మాదిగ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తూ ఈ విజయోత్సవ సభ నిర్వహించాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టి ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు గండి బాలరాజు మాదిగ,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి భాషాపంగు సత్యం మాదిగ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కొండగడుపుల సూరయ్య మాదిగ రాష్ట్ర నాయకులు కొత్తపల్లి వెంకన్న మాదిగ రాష్ట్ర నాయకులుఒగ్గు వెంకన్న మాదిగ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు కత్తి ఉపేందర్ మాదిగ ప్రధాన కార్యదర్శి వల్దాస్ శంకర్ మాదిగ జిల్లా కార్యదర్శి మామిడి సైదులు మాదిగ జిల్లా నాయకులు ములకలపల్లి కాటయ్య మాదిగ సూర్యాపేట నియోజకవర్గ ఇన్చార్జి పిడమర్తి కమల్ మాదిగ ఆత్మకూర్ ఎస్ మండల నాయకులు కొండ రవి మాదిగలితదితరులు పాల్గొనడం జరిగింది..



# ఢిల్లీలో 21, 22న జరిగే అర్బన్ ల్యాండ్ రికార్డ్స్ అంతర్జాతీయ వర్క్ షాప్‌కు మిర్యాలగూడ కమిషనర్ యూసుఫ్



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 19** :- కేంద్ర గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వ శాఖలోని ల్యాండ్ రికార్డ్స్ శాఖ ఆధ్వర్యంలో ఈ నెల 21, 22న న్యూ డిల్లీ డాక్టర్ అంబేద్కర్ ఇంటర్నేషనల్ సెంటర్లో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం సర్వే, రీ సర్వే ఫర్ అర్బన్ ల్యాండ్ రికార్డ్స్ అనే అంశంపై అంతర్జాతీయ వర్క్ షాప్ కు తెలంగాణ రాష్ట్రం నుండి 8 మంది మున్సిపల్ కమిషనర్లు ఎంపిక కాగా వారిలో మిర్యాలగూడ మున్సిపల్ కమిషనర్ ఎండీ. యూసుఫ్ కూడ హాజరు కానున్నారు. ఈ మేరకు ఆ శాఖ సంయుక్త కార్యదర్శి కునాల్ సత్యార్థి తెలంగాణ రాష్ట్రానికి చెందిన 8 మంది కమిషనర్లకు ఆహ్వాన లేఖలు పంపారు. వర్ధన్నపేట, కొడంగల్, జగిత్యాల, జడ్చర్ల, మణుగూరు, హుస్నాబాద్, మహబూబాద్ కమిషనర్లకు లేఖలు పంపించారు. గ్రామీణ ల్యాండ్ రికార్డ్స్ రికార్డ్స్ సమర్ధవంతంగా నిర్వహించిన నేపథ్యంలో అర్బన్ ల్యాండ్ రికార్డ్స్ కూడ సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రపంచ దేశాల్లో ల్యాండ్ రికార్డ్స్ రికార్డ్స్ నిర్వహించే తీరుపై చర్చించే 2 రోజుల వర్క్ షాప్ కు రాష్ట్రాల, కేంద్ర పాలిత ప్రాంతాల మున్సిపల్ కమిషనర్లు హాజరు కావాలని కోరారు. అదేవిధంగా వర్క్ షాప్ కు వెళ్లాల్సిందిగా రాష్ట్ర పురపాలక శాఖ డైరెక్టర్ విపి గౌతం కమిషనర్లకు అనుమతినిస్తూ లేఖలు పంపించారు.

# చికిత్స పొందుతూ తాటిచెట్టు నుండి గీతకార్మికుడి మృతి



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 19** :- నల్గొండ జిల్లా మిర్యాలగూడ మండలంలో కిష్టాపురం గ్రామంలో పల్లా రాములు గీత కార్మికుడు గత నెల రోజుల క్రితం తాటి చెట్టు నుండి కిందపడి నడుము, చేయి విరిగిపోయి నది. హైదరాబాద్ నిమ్స్ హాస్పటల్లో చికిత్స పొందుతూ శనివారం తెల్లవారుజామున చనిపోయా.

# పిడుగుపాటుకు నష్టపోయిన బాధితులను పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 19:** – మిర్యాలగూడ పట్టణం శాంతినగర్ లో శుక్రవారం సాయంత్రం పిడుగు పాటుకు గురై నష్టపోయిన బాధితులను మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ అధికారులతో కలసి శనివారం సందర్శించి పరామర్శించారు. బాధితులకు భరోసా ఇచ్చారు. విచారణ జరిపి జరిగిన నష్టాన్ని అంచనా వేసి బాధితులకు తగిన నష్టపరిహారం చెల్లించాలని తహసీల్దార్ ఎన్.హరిబాబుకు సూచించారు. కార్యక్రమంలో ఆర్ఐ టీ.రామకృష్ణ, కాంగ్రెస్ నాయకులు, మాజీ కౌన్సిలర్ గిరిధర్, సిపిఎం నాయకులు పాపిరెడ్డి, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# సబ్ డివిజన్‌లో ఎల్ఆర్ఎస్ దరఖాస్తులను వారం రోజుల్లో పరిశీలన పూర్తి చేయాలి

### సబ్ కలెక్టర్ నారాయణఅమిత్





**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 19 :** మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని ఇళ్ల స్థలాలు, లే అవుట్లను వారం రోజుల్లో ఎల్ఆర్ఎస్ పరిశీలన పూర్తి చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ ఎం.నారాయణ అమిత్ కోరారు. శనివారం మధ్యాహ్నం స్థానిక సబ్ కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలులో జరిగిన మిర్యాలగూడ సబ్ డివిజన్ పరిధిలోని కొన్ని గ్రామపంచాయతీల్లో ఎల్ఆర్ఎస్ కోసం వచ్చిన దరఖాస్తులను ఆయా మండలాల ఎంపీడీఓలు, ఎంపీ ఓలు బృందాలుగా ఏర్పడి దరఖాస్తుదారుల దరఖాస్తులు వాటి సంబంధించిన పత్రాలు, స్థలం క్షుణ్ణంగా పరిశీలించి ఎల్ఆర్ఎస్ కు సిఫార్సు చేయాలని ఆయన కోరారు. సమావేశంలో డిఎఓ శ్రీనివాస్ శర్మ, డివిజనల్ పంచాయతీ అధికారి రాఘవరావు, ఎంపీడీఓలు ఎం. శేషగిరిశర్మ, కృష్ణమూర్తి, శారద, ఎంపీఓలు మాతంగి రమేష్, అలి, ఏఈలు, ఆర్ఐలు, పంచాయతీ కార్యదర్శులు, మున్సిపల్ ఉద్యోగులు పాల్గొన్నారు.

కూతురు పుట్టిన రోజు సందర్భంగా అవయవ దానం.లి

# నా మరణానంతరం నా శరీరాన్ని మెడికల్ కాలేజీకి అప్పగించండి

### దాత రణపంగ శ్రవణ్ పూలే



**పెన్‌పహాడ్ ప్రతినిధి అక్టోబర్19( నవభూమి )** పెన్ పహాడ్ మండల పరిధిలోని లింగాల గ్రామానికి చెందిన రణపంగా శ్రావణ్ పులే తన కూతురు పుట్టిన రోజు సందర్భంగా నా అవయవ దానం చేయడం ఎంతో సంతోషంగా ఉందని . నా మరణానంతరం నా అవయవాలను మెడికల్ కాలేజీకి అప్పగించండి అని ఆయన కోరారు మనం ఈ లోకాన్ని వీడి వెళ్ళినా, మనం దానం చేసిన అవయవాలు మాత్రం ఇంకా ఈ లోకాన్ని చూస్తూనే ఉంటాయి.. అని మనం బతికి ఉన్నప్పుడు మాత్రమే కాదు చనిపోయాక కూడా మరి కొంత మందికి ఉపయోగపడే అవకాశం కూడా ఉంటుంది. అని మానవ నిర్మాణంలో ప్రతి అవయవం కీలకమే.. ఎదుటి వారికి మనం చేసే అన్ని దానాల కన్నా అవయవ దానం ఉన్నతమైనది.

అవయవ దానం పై అపోహలు వీడి.. యువత వేళల్లో ముందుకు వచ్చి ఆదర్శంగా నిలవాలి

# ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డ గురుకుల విద్యార్థినికి ఆసుపత్రిలో చికిత్స



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 19 :** పట్టణంలోని గిరిజన బాలికల గురుకుల పాఠశాలలో ఒక విద్యార్థిని సెలవుల్లో వెళ్లి సాత్ తండాలో కలుపు నివారణ మందు టైగర్ గోల్డ్ సేవించి పాఠశాలకు వచ్చి అస్వస్థతకు గురైంది.పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ ఉపాధ్యాయులు తెలిపిన వివరాల ప్రకారం దామరచర్ల మండలం సాత్ తండాకు చెందినవిద్యార్థిని గురుకుల పాఠశాలలో 9వ తరగతి చదువుతుంది. దసరా సెలవులకు వెళ్లి శుక్రవారం తండ్రి సైదాతో కలిసి పాఠశాలకు వచ్చింది. సాయంత్రం 8 గంటల సమయంలో విద్యార్థిని అస్వస్థతకు గురి కావడంతో వెంటనే పాఠశాలలో ఉన్న ఏఎన్ఎంతో ప్రథమ చికిత్స చేయించారు.అప్పుడు తాను ఇంటి వద్ద పురుగుల మందు తాగినట్లు వెల్లడించింది. దీంతో ఉపాధ్యాయులు విద్యార్థిని పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యంకోసం నల్లగొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. విద్యార్థిని ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం నిలకడగా ఉందని, ప్రిన్సిపాల్ సరిత, విద్యార్థిని తల్లిదండ్రులు ఆర్.స్వాతి, సైదాలు అక్కడే ఉన్నారని తెలిపారు. విద్యార్థిని వద్ద ఒక లెటర్ లభ్యమైనట్లు వెల్లడించారు. ఈ విషయంపై శనివారం టూటౌన్ పోలీస్ స్టేషన్‌లో పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ పద్మశ్రీ, ఉపాధ్యాయులు ఫిర్యాదు చేశారు.

# పిడుగుపాటుకు మరణించిన నాగమణి కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్



**మిర్యాలగూడ నవభూమి, అక్టోబర్ 19 :**అడవిదేవులపల్లి మండలం ముల్కచెర్ల గ్రామానికి చెందిన రైతు కూలీ జటావత్ నాగమణి పిడుగు పాటుతో మరణించడంతో శనివారం ఘటనా స్థలానికి చేరుకున్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్ఆర్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. అధికారులతో మాట్లాడి వారికి ఆర్థిక సహాయం అందేలా చేస్తామని హామీ ఇచ్చారు. వెంటనే నష్ట పరిహారం అందేలా చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..

# ఉపాధికి శిక్షణ

**భూదాన్‌పోచంపల్లి-నవభూమి, :** గ్రామీణ ప్రాంత నిరుద్యోగ యువతకు ఉద్యోగ బాటలు వేస్తూ వారిలో కొత్త వెలుగులు నింపుతోంది మండల పరిధిలోని జలాల్‌పురం గ్రామంలోని స్వామిరామానందతీర్థ గ్రామీణ సంస్థ గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత చదువులు చదవలేక, చదివిన చదువుకు ఉపాధి, ఉద్యోగాలు లేక నిరాశతో నిరుద్యోగులుగా మారిన యువతకు ఉపాధి మార్గం వేస్తోంది. స్వల్పకాలిక కోర్సులతో ఉపాధి అవకాశాలున్న కంప్యూటర్, ఎలక్ట్రిషియన్, సోలార్, టైలరింగ్, సెల్‌ఫోన్ మరమ్మతులు, ద్విచక్ర వాహనాల మరమ్మతులు వంటి పలు కోర్సుల్లో వసతి కల్పించి శిక్షణ అందిస్తున్నారు. శిక్షణ అనంతరం ప్రాంగణ ఎంపికలు నిర్వహిస్తూ కచ్చితమైన ఉద్యోగ అవకాశాలను సంస్థ కల్పిస్తోంది. ఇటీవల ద్విచక్ర వాహన మరమ్మతు కోర్సులో శిక్షణ పూర్తిచేసుకొని ఉద్యోగాలు చేస్తున్న యువత అభిప్రాయాలు వారి మాటల్లోనే..

## నకిరేకల్‌లో అరాచక పాలన



**నల్లగొండ-నవభూమి :** కాంగ్రెస్ పాలనలో నకిరేకల్ నియోజకవర్గంలో పోలీసులు దమనకాండ సాగిస్తున్నారని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. పోలీసులు కాంగ్రెస్ కార్యకర్తల్లా వ్యవహరిస్తూ బీఆర్ఎస్ శ్రేణులపై తప్పుడు కేసులతో అరాచక పాలన సాగిస్తున్నారని మండిపడ్డారు. శుక్రవారం జిల్లాకేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జడ్పీ మాజీ చైర్మన్ బండ నరేందర్‌రెడ్డితో కలిసి విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తొమ్మిది నెలల కాలంలో నియోజకవర్గంలోని ఆరు మండలాల్లో బీఆర్ఎస్ కార్యకర్తలపై వేలాది తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నారని వాపోయారు.ప్రధానంగా నకిరేకల్ సీఐ రాజశేఖర్, కేతేపల్లి, కట్టంగూర్ ఎస్ఐలు కాంగ్రెస్ కార్యకర్తల్లా ప్రవరిస్తూ బీఆర్ఎస్ శ్రేణులపై దాడులు చేసిన వాళ్లను వదిలిపెట్టి దెబ్బలు తిన్న తమ కార్యకర్తలపైనే కేసులు పెడుతున్నారని మండిపడ్డారు. రాష్ట్రంలో హైడ్రా పేరుతో సీఎం రేవంత్‌రెడ్డి పేదల ఇండ్లు కూల్చుతుంటే, నకిరేకల్‌లో తొమ్మిది నెలల కాలంలో ఒక్క అభివృద్ధి పని కూడా చేయని ఎమ్మెల్యే అన్ని మండలాల్లో దౌర్జన్యాలు, దందాలు, అక్రమ కేసులు, దాడులు చేయిస్తూ రాక్షసానందం పొందుతున్నాడని ఆరోపించారు. పోలీసులు ఆయనకు లెఫ్ట్, రైట్ అనుకుంటూ చేస్తున్న అక్రమాలతో బీఆర్ఎస్ కార్యకర్తలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు.

## రామన్నపేటలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ప్రారంభం

**భువనగిరి క్రైం -నవభూమి :** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేటలో సీనియర్ సివిల్ జడ్జి కోర్టును హైకోర్టు నాయమూర్తులు జస్టిస్ కే లక్ష్మణ్, జిల్లా అడ్మినిస్ట్రేషన్ పోర్టు పోలియో జడ్జి, హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ జువ్వడి శ్రీదేవి జ్యోతి వెలిగించి ప్రారంభించారు.కార్యక్రమంలో జిల్లా ఇన్‌ఛార్జి న్యాయమూర్తి సంపూర్ణ ఆనంద్, సీనియర్ సివిల్ జడ్జి మాధవిలత, కలెక్టర్ హనుమంతు కే జెండగే, జడ్జిలు ప్రదీప్, చందన, మహతి వైష్ణవి, కవిత, డీసీపీ రాజేష్ చంద్ర, బార్ అసోసియేషన్ అధ్యక్షులు మజీద్, నాయవాదులు పాల్గొన్నారు .ఫీజు రీయింబర్స్‌మెంట్ ఇవ్వాలి విద్యార్థులకు ప్రభుత్వం చెల్లించాల్సినటువంటి రూ. 7 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే చెల్లించాలి బీసీ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు మాజీ ఎంపీ ఆర్ కృష్ణయ్య పిలుపు మేరకు ఈనెల 22వ తేదీన చలో కలెక్టరేట్ %=ఞా,వీ=ూ% ఆఫీస్ల ముట్టడిలను విజయవంతం చేయాలని కోరారు. భువనగిరి టౌన్‌లో విద్యార్థులతో కలిసి కరపత్రం విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన సురేష్, శక్తి మిషన్ వ్యవస్థాపకులు కడ్తాల శ్రీనివాస్ సమావేశం ఉద్దేశించి బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్ మాట్లాడుతూ.. 100 రోజులలో విద్యార్థుల సమస్యలు అన్ని పరిష్కరిస్తాం యువతలకు స్కూటీలు ఇస్తామని నిండా ముంచిందని విమర్శించారు. ఈ సమావేశంలో బీసీ సంఘం రాష్ట్ర నాయకులు గుండెబోయిన సురేష్, శక్తి మిషన్ వ్యవస్థాపకులు కడతాల శ్రీనివాస్, మైపాల్ రెడ్డి, సతీష్,సిద్ధు, నవీన్,లోకేష్,శివ,నితీష్ శిరీష మానస నివేదిత మహేందర్ పి.శివ, ఆకాష్ హరీష్ బన్నీ తదితరులు పాల్గొన్నారు.





# గ్రామాల్లోనే సమస్యలను పరిష్కరించాలి

■ ఎమ్మెల్యే బిఎల్ఆర్







**మిర్యాలగూడ అక్టోబర్ 19 :-** అడవిదేవులపల్లి మండలం ప్రజా సమస్యలపై ప్రజా పాలనలో పాల్గొన్న మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి అడవిదేవులపల్లి మండలంలోని రైతు వేదికలో అధికారులతో కలసి ఇప్పటివరకు ప్రజా పాలనలో సేకరించిన దరఖాస్తుల పై సమీక్ష సమావేశం నిర్వహించారు.అన్ని విభాగాల అధికారులకు వచ్చిన ఫిర్యాదులు ఇప్పటివరకు పరిష్కరించిన సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి నుంచి ప్రతీ రోజు మండలంలోని ఏదో ఒక గ్రామ పంచాయితీ కార్యాలయాలలో అకస్మిక తనిఖీలు నిర్వహిస్తామన్నారు. అధికారులు లేకపోతే తక్షణమే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.గ్రామాల్లో రైతులకు నిత్యం అందుబాటులో ఉండాలన్నారు. రైతుల సమస్యలు ఏది ఉన్నా తక్షణమే పరిష్కారం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రజలు తమ సమస్యలకు, పంచాయతీ కార్యాలయంలోనో లేక మండల కార్యాలయంలో పరిష్కారం జరగాలి గానీ వారు క్యాంప్ కార్యాలయం వరకు, జిల్లా కేంద్రం వరకు వెళ్ళే విధంగా వారిని ఇబ్బంది పెట్టకూడదని హెచ్చరించారు.అనంతరం డిసిసి అధ్యక్షుడు కేతావత్ శంకర్ నాయక్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు డి.స్కైలాబ్ నాయక్ , బ్లాక్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్, బాలు నాయక్ లతో కలసి ప్రజలతో, కార్యకర్తలతో సమావేశం ఏర్పాటు చేసి వారి నుంచి ఫిర్యాదులు స్వీకరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు, రైతులు తమ సమస్యలు పరిష్కారం కోసం మిర్యాలగూడ పట్టణం వరకు దూర ప్రయాణాలు చేసి ఇబ్బంది పడుతున్నారు అలా వారికి ఇబ్బంది కలగకుండా అధికారులను వారి దగ్గరకి తీసుకొని రావాలని అనే లక్ష్యంతో ఏర్పాటు చేసిందే ప్రజా సమస్యలపై ప్రజా పాలన కార్యక్రమం కార్యక్రమం ప్రతీవారం ఆయా మండలాల అధికారుల సమక్షంలో కొనసాగుతుందన్నారు.అడవిదేవులపల్లి మండలంలో అత్యధికంగా రైతులు భూమి పట్టాలు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలుసుకొని వారికి అందరికీ న్యాయం చేయాలని భూమాత పైలెట్ ప్రాజెక్టు ద్వారా సాగులో ఉన్న ప్రతీ రైతుకు పట్టాలు ఇప్పించే విధంగా చర్యలు తీసుకుంటున్నామన్నారు. అడవీదేవులపల్లి మండలంలో రైతులను రాజుని చేసేందుకు నిర్వహిస్తున్న దున్నపోతుల గండి ప్రాజెక్టును కూడా అతి త్వరలోనే పూర్తి చేస్తామన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతుల ప్రభుత్వం అనే విధంగా తమకి అందరికీ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని అన్నారు. సమావేశంలో కాంగ్రెస్ నాయకులు, బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు..



# నిత్యం ప్రజల్లో ఉండాలి.. సమస్యలపై పోరాడాలి

**సూర్యాపేట-నవభూమి :** బీఆర్ఎస్ శ్రేణులు నిత్యం ప్రజల్లో ఉండాలని, సమస్యలపై ప్రజాల పక్షాన పోరాడాలని మాజీ మంత్రి, సూర్యాపేట ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి పిలుపునిచ్చారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో శుక్రవారం బీఆర్ఎస్ సూర్యాపేట నియోజకవర్గస్థాయి వర్క్‌షాప్‌ను నిర్వహించారు. మండలాల వారీగా నిర్వహిస్తున్న వర్క్‌షాప్‌కు తొలి రోజు సూర్యాపేట టౌన్, రూరల్, ఆత్మకూర్.ఎస్ మండలాల ముఖ్య నేతలు హాజరు కాగా, గుంటకండ్ల వారికి దిశా నిర్దేశం చేశారు.మోసపూరిత హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలను తుంగలో తొక్కి, ఇదేంటని ప్రశ్నిస్తే అణిచివేతతో పాలించాలని చూస్తున్నారన్నారు.ముఖ్యమంత్రి, మంత్రులు పాలన వదిలి స్కాముల్లో పోటీలు పడుతున్నారని ఆరోపించారు. పదేండ్లుగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని అమలు చేస్తూ వచ్చారని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం వాటిని బంద్ పెట్టి జనం నోట్లో మట్టి గొడుతున్నదన్నారు. అరాచకాలు సృష్టిస్తాం.. ప్రశ్నిస్తే కేసులు పెడుతామని బెదిరిస్తున్న తీరుతో ప్రజల్లో తిరుగుబాటు మొదలైందన్నారు.పలు సమస్యలపై తెలంగాణ భవన్‌కు నిత్యం ప్రజలు బారులు తీరుతున్నారని, కాంగ్రెస్ అరాచకాలు తట్టుకోలేక మహిళలు సైతం బయటకు వచ్చి పోరాడుతామంటున్నారని తెలిపారు. ఆపద సమయంలో బీఆర్ఎస్ శ్రేణు లు ప్రజలకు అండగా నిలువాలన్నారు. మనం చేసిన అభివృద్ధి ఆగం చేస్తుంటే చూస్తూ ఊరుకుందామా అని ప్రశ్నించారు. కేసీఆర్, బీఆర్ఎస్ పార్టీ పుట్టిం దే తెలంగాణ అభివృద్ధి కోసమని, సంపద దోచుకుంటాం.. అభివృద్ధిని అటకెక్కిస్తామంటే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ప్రజల పక్షాన పోరాడడం ప్రతి బీఆర్ఎస్ కార్యకర్త బాధ్యత అన్నారు. కార్యక్రమంలో ఆయా మండలాల ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

